ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 01-02-2026 సంపుటి : 1 సంచిక :224 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-



## సత్యం ఓడినట్టుగా కనిపించవచ్చు..

# కానీ..ఎప్పటికీ ఓడదు..!!

- తన చివరి శ్వాస వరకు సత్యానికే అంకితమైన జీవితాన్ని గడిపిన మహనీయుడు మహాత్మా గాంధీ
- నేడు జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు..అంటూ వైఎస్ జగన్ ట్వీట్

తాడేపల్లి: జాతిపిత మహాత్మా గాంధీకి వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. "సత్యం తాత్కాలికంగా ఓడినట్టుగా కనిపించవచ్చు.. కానీ ఎప్పటికీ ఓడదు" అని చెప్పడమే కాక.. తన చివరి శ్వాస వరకు సత్యానికే అంకితమైన జీవితాన్ని గడిపిన మహనీయుడు మహాత్మా గాంధీ. నేడు జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## నిరుద్యోగులకు ఏపీ సర్కార్

# శుభవార్త..!!

ఉగాది నాటికి..

- జాబ్ క్యాలెండర్‌పై కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది
- వివిధ శాఖల వారీగా ఖాళీల వివరాలు సేకరిస్తోంది సర్కార్...
- మెగా డీఎస్సీ ద్వారా ఇప్పటికే 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేసింది
- 6 వేల కానిస్టేబుల్ పోస్టులను కూడా భర్తీ చేసింది కూటమి ప్రభుత్వం
- వీలైనంత త్వరగా ఉద్యోగాల భర్తీ చేపట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది
- త్వరలోనే అధికారిక ప్రకటనలు రావాలని నిరుద్యోగులు ఆశిస్తున్నారు

2



## సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి...

# వెచ్చించాలి..!!

ఆర్థిక అసమానతలు తగ్గితేనే సమాజం బాగుంటుంది

- ఈ భవన నిర్మాణానికి పూర్వ విద్యార్థులు రూ.100 కోట్ల విరాళం ఇచ్చారు
- "మనం మాత్రమే కాదు.. సమాజం కూడా బాగుండాలనేది మన సంస్కృతి
- అనేక సేవా కార్యక్రమాలకు ముందుకొచ్చి భారీగా విరాళాలు అందిస్తున్నారు
- రూ.100 కోట్లు ఖర్చు పెట్టి మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు
- చైతన్యం పెరిగింది... సేవా కార్యక్రమాలకు చాలా మంది ముందుకొస్తున్నారు
- చదువు అనేది గేమ్‌ఛేంజర్.. సరైన సమయంలో నిర్ణయాలు తీసుకోవాలి
- భారత రత్నకు మారుపేరుగా మాజీ రాష్ట్రపతి కలాం నిలిచారు...
- సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి వెచ్చించాలి....
- పీ4 కార్యక్రమానికి ముందుకురావాలి : ఏపీ సీఎం చంద్రబాబు

గుంటూరు : ఆర్థిక అసమానతలు తగ్గితేనే సమాజం బాగుంటుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ భవన నిర్మాణానికి పూర్వ విద్యార్థులు రూ.100 కోట్ల విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. "మనం మాత్రమే కాదు.. సమాజం కూడా బాగుండాలనేది మన సంస్కృతి. అనేక సేవా కార్యక్రమాలకు ముందుకొచ్చి భారీగా విరాళాలు అందిస్తున్నారు. రూ.100 కోట్లు ఖర్చు పెట్టి మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చైతన్యం పెరిగింది. సేవా కార్యక్రమాలకు చాలా మంది ముందుకొస్తున్నారు. చదువు అనేది గేమ్‌ఛేంజర్.. సరైన సమయంలో నిర్ణయాలు తీసుకోవాలి. భారత రత్నకు మారుపేరుగా మాజీ రాష్ట్రపతి కలాం నిలిచారు. సాధారణ కుటుంబంలో పుట్టినా.. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఉన్నత స్థితికి చేరుకుంటారు. సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి వెచ్చించాలి. పీ4 కార్యక్రమానికి ముందుకురావాలి" " అని చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యేలు నజీర్ అహ్మద్, గల్లా మాధవి, తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, బూర్ల రామాంజనేయులు ఉన్నారు.

## బంగారం, వెండిని మించి..

## ఇప్పుడు దీనికే ఫుల్ డిమాండ్..

రోజురోజుకూ బంగారం, వెండి ధరలు భారీగా పెరుగు



తున్నాయి. దీంతో అవి సామాన్యులకు అందని ద్రాక్షలా మారుతున్నాయి. ఈ క్రమంలో జనాలు ఇతర లోహాలపై పెట్టుబడి పెట్టేందుకు ప్రత్యామ్నాయాలను వెతుకుతున్నారు. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో మార్కెట్‌లో ఏ లోహాలకు ఎక్కువ డిమాండ్ ఉండబోతుంది. దేనికి ఎక్కువ డిమాండ్ ఉంటుందో చూద్దాం.

2



## తప్పుడు ప్రచారాలతో ప్రజలను వైకాపా..

# మభ్యపెడుతోంది

తిరుమల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా గత వైకాపా ప్రభుత్వం వ్యవహరించింది

- చేయకూడని పాపాలు చేసి.. తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం
- తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టే బాధ్యత తెదేపా కార్యకర్తలదే...
- ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. ఐక్యంగా దుష్ప్రచారాలను అడ్డుకోవాలి
- పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి..
- కూటమి నాయకుల మధ్య సఖ్యత అత్యంత ముఖ్యం : మంత్రి నారా లోకేశ్

అమరావతి: తిరుమల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా గత వైకాపా ప్రభుత్వం వ్యవహరించిందని మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. టౌన్, వార్డు, మండల స్థాయి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల కోసం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. "చేయకూడని పాపాలు చేసి.. తప్పుడు ప్రచారాలతో ప్రజలను వైకాపా మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది. తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టే బాధ్యత తెదేపా కార్యకర్తలదే. కూటమిని చీల్చే కుట్ర ..2లో..



## ఏపీ నయా రికార్డ్

## నైపుణ్యంతో కూడిన భవిష్యత్తు వైపు..

## ఆంధ్రప్రదేశ్ అడుగులు వేస్తోంది

iGOT కర్మయోగి పోర్టల్‌లో ఏపీ నయా రికార్డ్.. సీఎం హర్షం

- iGOT కర్మయోగి పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్ సరికొత్త జాతీయ రికార్డు సృష్టించింది
- దేశంలో కోటి కోర్సుల దరఖాస్తులను పూర్తిచేసిన తొలి రాష్ట్రంగా నిలిచింది
- ఈ పోర్టల్‌లో కోటికి పైగా ఎన్‌రోల్‌మెంట్లు, 80 లక్షలకు పైగా కోర్సులు పూర్తయ్యాయి
- ఇది ప్రభుత్వ ఉద్యోగుల నిరంతర అభ్యాసం పట్ల బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోంది

iGOT కర్మయోగి పోర్టల్‌లో కోటి కోర్సులకు దరఖాస్తులను ఏపీ పూర్తి చేసుకుంది. ఈ విషయమై సీఎం చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. నైపుణ్యంతో కూడిన భవిష్యత్తు వైపు రాష్ట్రం అడుగులు వేస్తోందని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారాయన.

అమరావతి : iGOT కర్మయోగి పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్ సరికొత్త జాతీయ రికార్డు సృష్టించింది. దేశంలో కోటి కోర్సుల దరఖాస్తులను పూర్తిచేసిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఈ విజయాన్ని పంచుకున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఈ పోర్టల్‌లో కోటికి పైగా ఎన్‌రోల్‌మెంట్లు, ..2వ పేజీలో

## ప్రపంచంలోని ఇస్లామిక్ దేశాలను ఢిల్లీలో ఒకచోట చేర్చి...

# మోదీ ప్రభుత్వం..!!

నరేంద్ర మోదీ.. ఇప్పుడు ఈ పేరు వింటే కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో సైతం ఒక బ్రాండ్

- ప్రధానిగా మోదీ పాలన భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా ఎంతో ఖ్యాతిని గడించారు
- ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్‌తో సహా వివిధ స్థాయిల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు
- ప్రపంచవ్యాప్తంగా శనివారం భారత రాజధాని ఢిల్లీలో సమావేశమవుతున్న ఇస్లామిక్ దేశాల నాయకులు
- దాదాపు 20 సంవత్సరాల తర్వాత ఈ సమావేశం తొలిసారిగా జరగనుంది
- భారతదేశం - అరబ్ దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడం ఈ సమావేశం లక్ష్యం
- దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఈ సమావేశానికి భారతదేశం ఆతిథ్యం ఇస్తోంది
- సమావేశానికి ముందు నేడు భారత్ మండపంలో సీనియర్ అధికారుల సమావేశం కూడా జరుగుతోంది

నరేంద్ర మోదీ.. ఇప్పుడు ఈ పేరు వింటే కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో సైతం ఒక బ్రాండ్. ప్రధానిగా మోదీ పాలన భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా ఎంతో ఖ్యాతిని గడించారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్‌తో సహా వివిధ స్థాయిల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్ మరో సంచలనానికి వేదిక అవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్లామిక్ దేశాల నాయకులు శనివారం (జనవరి 31) భారత రాజధాని ఢిల్లీలో సమావేశమవుతున్నారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత ఈ సమావేశం తొలిసారిగా జరగనుంది. దీనికి భారతదేశం - యుఎఇ సంయుక్తంగా అధ్య




క్షత వహిస్తున్నాయి. భారతదేశం - అరబ్ దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, భాగస్వామ్యానికి కొత్త దిశానిర్దేశం చేయడం ఈ సమావేశం లక్ష్యం. 22 అరబ్ దేశాల విదేశాంగ మంత్రులు ఈ సమావేశంలో పాల్గొంటారు. దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఈ సమావేశానికి భారతదేశం ఆతిథ్యం ఇస్తోంది. దీనికి సంబంధించిన సమాచారాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ అందించింది. అన్ని అరబ్ లీగ్ సభ్య దేశాల విదేశాంగ మంత్రులు, అరబ్ లీగ్ సెక్రటరీ జనరల్ కూడా పాల్గొంటారని పేర్కొన్నారు. సమావేశానికి ముందు నేడు భారత్ మండపంలో సీనియర్ అధికారుల సమావేశం కూడా జరుగుతోంది. 10 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో జరుగుతున్న మొదటి సమావేశం ఇది. మునుపటి సమావేశం 2016 లో జరిగింది. అయితే ఆ సమయంలో అది బహ్రెయిన్ లో జరిగింది. అరబ్ దేశాల సంస్థ అయిన లీగ్ ఆఫ్ అరబ్ స్టేట్స్ (LAS) లో భారతదేశం పరిశీలకుడుగా ఉన్నారు. ఈ సంస్థలో మొత్తం 22 సభ్య దేశాలు ఉన్నాయి. అరబ్ దేశాల సమితి (LAS) 1945 మార్చి 22న కైరోలో ఏర్పడింది. ప్రారంభంలో, ఈ సంస్థలో ఈజిప్ట్, ఇరాక్, జోర్డాన్, ..2వ పేజీలో

## ప్రపంచంలోని ఇస్లామిక్ దేశాలను ఢిల్లీలో...

# ఒకచోట చేర్చి మోదీ ప్రభుత్వం..!!

**(మొదటిపేజి తరువాయి)** లెబనాన్, సౌదీ అరేబియా, సిరియా మాత్రమే ఉన్నాయి. ఇది ఏడుగురు సభ్యులతో ప్రారంభమైంది. ప్రస్తుతం, ఇది ఉత్తర ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాలతో సహా అరబ్ ప్రపంచం నుండి 22 మంది సభ్యులుగా ఉన్నారు. సిరియాను తిరిగి చేర్చుకున్నారు. లీగ్‌లో అర్మేనియా, బ్రెజిల్, చాడ్, ఎరిట్రియా, గ్రీస్, భారతదేశం, వెనిజులా వంటి పరిశీలక దేశాలు కూడా ఉన్నాయి. భారతదేశం - అరబ్ దేశాలు దీర్ఘకాలిక సంబంధాలను కలిగి ఉన్నాయి. వాణిజ్యం, శక్తి, విద్య, సంస్కృతి, దౌత్యం వంటి అనేక రంగాలలో బలమైన సహకారం ఉంది. భారతదేశం-అరబ్ వాణిజ్యం 240 బిలియన్ డాలర్లను దాటింది. భారతదేశం తన చమురు, గ్యాస్, LPG అవసరాలలో ఎక్కువ భాగాన్ని అరబ్ దేశాల నుండి సేకరిస్తుంది. అదే సమయంలో, 9 మిలియన్లకు పైగా భారతీయులు అరబ్ దేశాలలో పనిచేస్తున్నారు. ఈ సమావేశంలో, వాణిజ్యం, ఇంధనం, విద్య, సాంకేతికత, మీడియా, సంస్కృతిలో సహకారాన్ని మరింత బలోపేతం చేయడం గురించి ఇరుపక్షాలు చర్చించనున్నాయి. భారతదేశం ఇప్పుడు దీనికి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా అరబ్ దేశాలతో తన సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సమావేశానికి ముందు, పాలస్తీనా విదేశాంగ మంత్రి వర్షేన్ అఘాబెకియన్ షాహిన్, గాజా పునర్నిర్మాణంలో భారతదేశం మరింత సహాయం అందించాలని, పాలస్తీనా శరణార్థుల కోసం ఖచీ=బౌాకి మద్దతు ఇవ్వడం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశం ఎల్లప్పుడూ పాలస్తీనాకు మద్దతు ఇస్తుందని, రెండు దేశాల పరిష్కారం, పాలస్తీనా హక్కులు, అంతర్జాతీయ చట్టానికి మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు. నేడు భారతదేశం ఇజ్రాయెల్ -- పాలస్తీనా రెండింటికీ స్నేహితుడిగా ఉందని, రెండింటి మధ్య శాంతికి మధ్యవర్తిగా ముఖ్యమైన పాత్ర పోషించగలదని షాహీన్ అన్నారు. విద్యా రంగంలో భారతదేశం అనేక ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చిందని పాలస్తీనా విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. వెస్ట్ బ్యాంక్‌లోని అనేక పాఠశాలలు భారత సహాయంతో పనిచేస్తున్నాయి. గాజాలో కొన్ని ఇటీవలి సంఘర్షణలో ధ్వంసమయ్యాయి. ఈ సమావేశంలో ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, గాజా కోసం శాంతి ప్రణాళిక గురించి కూడా చర్చించనున్నట్లు వర్గాలు తెలిపాయి. సభ్య దేశాల విదేశాంగ మంత్రులతో కూడిన ఈ కౌన్సిల్ ప్రధాన రాజకీయ విభాగం, సంవత్సరానికి రెండుసార్లు సమావేశమవుతుంది. ప్రతి సభ్యునికి ఒక ఓటు ఉంటుంది. అనుకూలంగా ఓటు వేసే దేశాలపై మాత్రమే నిర్ణయాలు ఉంటాయి. లీగ్ మెజారిటీ నియమం ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటుంది. అయితే, సమ్మతిని అమలు చేయడానికి దీనికి యంత్రాంగం లేదు. ప్రధాన అంతర్జాతీయ సమస్యలపై అంతర్గత సంఘర్షణలు, సమిష్టి నిష్క్రియాత్మకత కారణంగా ఇది విమర్శలను ఎదుర్కొంది. LAS AU, EU, ASEAN, దక్షిణ అమెరికా దేశాల యూనియన్‌తో బహుపాక్షిక సంబంధాలను కొనసాగిస్తుంది.

## తప్పుడు ప్రచారాలతో ప్రజలను...

# వైకాపా మభ్యపెడుతోంది

**(మొదటిపేజి తరువాయి)** జరుగుతోంది. దీనిని విడదీయడం ఎవరి తరం కాదు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. ఐక్యంగా దుష్ప్రచారాలను అడ్డుకోవాలి. పార్టీ బలోపే తమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి. కూటమి నాయకుల మధ్య సఖ్యత అత్యంత ముఖ్యం" అని లోకేశ్ అన్నారు.

## నైపుణ్యంతో కూడిన భవిష్యత్తు వైపు ఆంధ్రప్రదేశ్

# అడుగులు వేస్తోంది

**(మొదటిపేజి తరువాయి)** 80 లక్షలకు పైగా కోర్సులు పూర్తయ్యాయని.. 4,290 కోర్సుల ద్వారా ఇది సాధ్యమైందని సీఎం పేర్కొన్నారు.

**చంద్రబాబు ట్వీట్..** 'శుభవార్త! iGOT కర్మయోగి పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఇందులో కోటికి పైగా దరఖాస్తులు వచ్చాయి. 80 లక్షలకు పైగా కోర్సులకు శిక్షణ పూర్తైంది. మొత్తం 4,290 కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు నైపుణ్యాభివృద్ధి పొందారు. ఇది ప్రభుత్వ ఉద్యోగుల నిరంతర అభ్యాసం పట్ల బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సమర్థవంతంగా ఈ కర్మయోగి కార్యక్రమం అమలవుతోంది. నైపుణ్యంతో కూడిన భవిష్యత్తు వైపు ఆంధ్రప్రదేశ్ అడుగులు వేస్తోంది' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. iGOT కర్మయోగి పోర్టల్.. భారత ప్రభుత్వం చేపట్టిన మిషన్ కర్మయోగి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఒక డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్. దీనిని ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులు, సివిల్ సర్వీసెస్ అధికారుల కోసం, ఇతర అధికారుల కోసం రూపొందించారు. ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచడం, నైపుణ్యాలు అభివృద్ధి చేయడం, భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయడం ఈ పోర్టల్ ప్రధాన లక్ష్యం.

# ఐసీసీతో గూగుల్ ఒప్పందం

ప్రత్యక్ష మ్యాచుల విశ్లేషణను మరింత లోతుగా, ఆసక్తికరంగా మార్చేందుకు గూగుల్.. ఐసీసీతో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రత్యక్ష మ్యాచుల వీడియో, ఆడియో వ్యాఖ్యానాన్ని అడ్వాన్స్‌డ్ ఏఐ జెమిని 3 ప్రో విశ్లేషించనుంది. దీంతో అభిమానులు క్రికెట్‌ను మరింత ఆస్వాదించేందుకు వీలుపడనుంది.




క్రికెట్‌లో ప్రత్యక్ష మ్యాచుల విశ్లేషణను మరింత లోతుగా, ఆసక్తికరంగా మార్చేందుకు గూగుల్.. ఐసీసీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ప్రత్యక్ష మ్యాచుల వీడియో, ఆడియో వ్యాఖ్యానాన్ని అడ్వాన్స్‌డ్ ఏఐ జెమిని 3 ప్రో విశ్లేషించనుంది. దీంతో అభిమానులు మ్యాచులను మరింత ఆస్వాదించేందుకు వీలుపడనుంది. ఈ మేరకు గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఈ విషయం గురించి ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇప్పుడు గూగుల్.. మీ గూగ్లీకి సహాయం చేస్తుంది' అని పేర్కొన్నారు. ఏఐ జెమిని 3 ప్రో లైవ్ మ్యాచును గమనించి, కామెంటరీని విని, ఏం జరిగిందనేది సరళమైన భాషలో ఫ్యాన్స్‌కు వివరిస్తుంది. మ్యాచు హైలైట్స్, ఆటగాళ్లు, ఆటకు సంబంధించి ఇతర ఆసక్తికర విషయాలను ఎప్పటిక ప్పుడు అందుబాటులో ఉంచనుంది. ఈ అధునాతన సాంకేతికతను వాడి మహిళల క్రికెట్‌ను మరింతగా అభిమానులకు చేరువ చేయడం కూడా ఈ భాగస్వామ్యం ఉద్దేశం.

## బంగారం, వెండిని మించి..

# ఇప్పుడు దీనికే ఫుల్ డిమాండ్..

**రోజురోజుకూ బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. దీంతో అవి సమాన్యులకు అందని ద్రాక్షలా మారుతున్నాయి. ఈ క్రమంలో జనాలు ఇతర లోహాలపై పెట్టుబడి పెట్టేందుకు ప్రత్యామ్నాయాలను వెతుకుతున్నారు. ఈ క్రమంలో రాబోయే రోజుల్లో మార్కెట్‌లో ఏ లోహాలకు ఎక్కువ డిమాండ్ ఉండబోతుంది. దేనికి ఎక్కువ డిమాండ్ ఉంటుందో చూద్దాం.**

ప్రస్తుతం రోజుల్లో బంగారం, వెండికి ప్రత్యామ్నాయంగా రాగి కూడా వేగంగా ప్రాముఖ్యతను సంతరించుకుంటోంది. ఏఐ ఆధారిత డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పవర్ గ్రిడ్ అప్‌గ్రేడ్‌లు అన్నీ రాగిపై ఆధారపడి పనిచేస్తు న్నాయి. ఈ నేపథ్యంలో, రాబోయే సంవత్సరాల్లో ప్రపంచం తీవ్రమైన రాగి కొరతను ఎదుర్కొనే అవకాశం ఉందని భారత ఆర్థిక సర్వే 2025-26 హెచ్చరించింది. రాగి ఇకపై కేవలం పారిశ్రామిక లోహం మాత్రమే కాదని, వ్యూహాత్మక వనరు అని సర్వే పేర్కొంది. దీంతో గత కొన్ని రోజులుగా దీని ధరలు బాగా పెరుగుతున్నందున, రాగిపై పెట్టుబడి పెట్టే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే రాగి ధరలు భారీగా పెరగడానికి రెండు





ప్రధాన కారణాలు ఉన్నాయని ఆర్థిక సర్వే వివరిస్తుంది. ముఖ్యంగా పవన, సౌర విద్యుత్ ప్రాజెక్టులకు భారీ మౌలిక సదుపాయాలు అవసరం. ట్రాన్స్మిషన్ లైన్లు, కేబుల్స్, మోటార్లు, ట్రాన్స్ఫార్మర్లు, గ్రిడ్ నెట్‌వర్క్‌లను నిర్మించడానికి పెద్ద మొత్తంలో రాగి అవసరం అవుతుంది. ఈ స్థాయిలో డిమాండ్ పెరుగుతున్నప్పటికీ, సరఫరా అదే రేటుతో పెరగడం లేదని సర్వే హెచ్చరిస్తుంది. CNBC నివేదిక ఆధారంగా, 1 గిగావాట్ పవన విద్యుత్ సామర్థ్యాన్ని వ్యవస్థాపించడానికి దాదాపు 2,866 టన్నుల రాగి అవసరమని అంచనా వేసింది. అయితే రాగి వెలికితీత అనేది గతంలో కంటే ఇప్పుడు కష్టంగా మారిపోయింది. ప్రస్తుతం పనిచేస్తున్న గనుల్లో సగటు రాగి శాతం 0.5 నుండి 0.6 శాతం మాత్రమే ఉంది. కొత్త ప్రాజెక్టుల్లో ఇది 0.4 నుండి 0.5 శాతానికి తగ్గింది. అంటే 1 టన్ను స్వచ్ఛమైన రాగిని పొందడానికి 167 నుండి 200 టన్నుల ఖనిజాన్ని ప్రాసెస్ చేయాల్సి ఉంటుంది. మనం సగటున 0.6 శాతం దిగుబడిని తీసుకుంటే, 2,866 టన్నుల రాగిని పొందడానికి దాదాపు 4.8 లక్షల టన్నుల ఖనిజాన్ని ప్రాసెస్ చేయాల్సి ఉంటుందని సర్వే వివరించింది. ఈ గణాంకాలు రాగిని కలిగి ఉన్న ఖనిజానికి మాత్రమే సంబంధించినవని ఆర్థిక సర్వే పేర్కొంది. వాటిలో వ్యర్థ శిల, ఓవర్‌బర్డెన్, ప్రాసెసింగ్ నష్టాలు ఉండవు. వాస్తవానికి, గనిలో మొత్తం పదార్థ కదలిక సాధారణంగా రెండు నుండి నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుంది. ఈ లెక్కన 1 +ఔ పవన విద్యుత్ ప్రాజెక్టు కోసం మొత్తం పదార్థ తరలింపు 1 మిలియన్ నుండి 2 మిలియన్ టన్నుల వరకు ఉండవచ్చని సూచిస్తుంది. రాగి తవ్వకాలలో సకాలంలో పెట్టుబడులు పెట్టకపోయినా, కొత్త ప్రాజెక్టులకు ఆమోదం లభించకపోయినా, రీసైక్లింగ్‌పై దృష్టి పెట్టకపోతే గ్రీన్ ఎనర్జీ పరివర్తన అడ్డంకులను ఎదుర్కొంటుందని ఆర్థిక సర్వే హెచ్చరించింది. ప్రపంచ శక్తి పరివర్తన ఎంత త్వరగా జరుగుతుందో రాగి లభ్యత నిర్ణయిస్తుందని సర్వే స్పష్టం చేస్తోంది. రాబోయే దశాబ్దంలో, AI తో పాటు ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధన రంగాల నుండి వచ్చే ఒత్తిడి రాగిని ఒక కీలకమైన లోహంగా మారుస్తుంది. కాబట్టి రాబోయే రోజుల్లో రాగి ఎక్కువ డిమాండ్ ఉండబోతుంది.

# నిరుద్యోగులకు ఏపీ సర్కార్ శుభవార్త.. ఉగాది నాటికి..

**జాబ్ క్యాలెండర్‌పై కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది..వివిధ శాఖల వారీగా ఖాళీల వివరాలు సేకరిస్తోంది సర్కార్...**

**మెగా డీఎస్సీ ద్వారా ఇప్పటికే 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేసింది...6 వేల కానిస్టేబుల్ పోస్టులను కూడా భర్తీ చేసింది కూటమి ప్రభుత్వం**

**వీలైనంత త్వరగా ఉద్యోగాల భర్తీ చేపట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది...త్వరలోనే అధికారిక ప్రకటనలు రావాలని నిరుద్యోగులు ఆశిస్తున్నారు**

**జాబ్ క్యాలెండర్‌పై కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే గణనీయంగా ఉద్యోగ భర్తీలు చేపట్టిన విషయం తెలిసిందే.**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది. జాబ్ క్యాలెండర్‌పై కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. వివిధ శాఖల వారీగా ఖాళీల వివరాలు సేకరిస్తోంది సర్కార్. పకడ్బందీగా జాబ్ క్యాలెండర్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రభుత్వంలో ఉన్న వివిధ శాఖల వారీగా భర్తీ చేయ్యాల్సిన ఉద్యోగాల వివరాలను అధికారులు సేకరించే పనిలో ఉన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే గణనీయంగా ఉద్యోగ భర్తీలు చేపట్టిన విషయం తెలిసిందే. మెగా డీఎస్సీ ద్వారా ఇప్పటికే 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేసింది. కేవలం 150 రోజుల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేసి టీచర్ల నియామకాలు విజయవంతంగా పూర్తి చేసింది. అలాగే 6 వేల కానిస్టేబుల్ పోస్టులను కూడా భర్తీ చేసింది కూటమి ప్రభుత్వం. ఇప్పుడు అన్ని శాఖల్లో ఖాళీల జాబితాను సేకరించి ఉద్యోగాల భర్తీ చేపట్టాలని సర్కార్ కసరత్తు ప్రారంభించింది. ఆర్థిక శాఖపై పడే భారం, ఉన్న ఖాళీలు అన్నీ బేరీజు వేసుకుని ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, వీలైనంత త్వరగా ఉద్యోగాల భర్తీ చేపట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నిరుద్యోగ యువతకు భారీ ఊరట కలిగించే అంశం. త్వరలోనే అధికారిక ప్రకటనలు రావాలని నిరుద్యోగులు ఆశిస్తున్నారు.




# టీటీడీ కీలక నిర్ణయం..!!

**అలిపిరి మండపానికి మళ్లీ పూర్వ వైభవం తెచ్చేలా..**

పురాతన కట్టడాల పరిరక్షణకు చర్యలు టీటీడీ చేపట్టింది. తిరుమల క్షేత్రంలోని 1000ఏళ్ల చరిత్ర కలిగిన ప్రాచీన కట్టడాలు రాత్రి మండపాలు మెట్ల మార్గాలను పధిల పరుచుకునే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగానే తిరుపతిలోని పాదాల మండపానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పునరుద్ధరణ పనులను చేపట్టింది. తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) పురాతన కట్టడాల పరిరక్షణకు చర్యలు చేపట్టింది. తిరుమల క్షేత్రంలోని 1000ఏళ్ల చరిత్ర కలిగిన ప్రాచీన కట్టడాలు రాత్రి మండపాలు మెట్ల మార్గాలను పధిల పరుచుకునే ప్రయత్నం చేస్తోంది. ఏఎస్ఐ తరహాలో శాస్త్రీయ పద్ధతులను అవలంబిస్తోంది. టీటీడీ ఇంజనీరింగ్ విభాగంలో కన్జర్వేషన్ అండ్ ప్రిజర్వేషన్ సెల్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో భాగంగానే తిరుపతిలోని పాదాల మండపానికి పూర్వ వైభవం తీసుకొస్తోంది. పునరుద్ధరణ పనులను చేపట్టింది. చారిత్రక కట్టడాల పరిరక్షణకు టిటిడి చర్యలు.. టీటీడీ పరిధిలో ఉన్న ఎన్నో చారిత్రక కట్టడాలు శిథిలం కాకుండా చరిత్రను కాపాడే ప్రయత్నం జరుగుతోంది. తిరుపతి, తిరుమలలో వెయ్యి ఏళ్లకు పైబడ్డ కట్టడాలను పరిరక్షించేందుకు టీటీడీ చర్యలు చేపట్టింది. భవిష్యత్తు తరాలకు అందించాలని ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే టీటీడీ బోర్డు తీసుకున్న కీలక నిర్ణయం అమల్లోకి వచ్చింది. టీటీడీ ఇంజనీరింగ్ విభాగంలో డిప్యూటీ ఈఓ హోదా అధికారి పర్యవేక్షణలో కన్జర్వేషన్ అండ్ ప్రిజర్వేషన్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. పురావస్తు శాఖలో పనిచేసిన అనుభవం ఉన్న అధికారి నియామకానికి చర్యలు చేపట్టింది. ఇటీవల జరిగిన పాలకమండలి సమావేశంలో ఈ ప్రతిపాదన పై చర్చించిన టిటిడి.. ఈ మేరకు ప్రభుత్వ అనుమతిని కోరింది. పాదాల మండపానికి పూర్వ వైభవం.. స్వచ్ఛంద సంస్థల సహకారంతో పురాతన కట్టడాల పరిరక్షణ పనులు చేపట్టిన టిటిడి.. కట్టడాల పటిష్టత చారిత్రక ప్రాధాన్యాన్ని కాపాడుకునేందుకు ఎప్పటికప్పుడు ఆడిట్ నిర్వహించబోతోంది. ఇందులో భాగంగానే పాదాల మండపానికి పూర్వ వైభవం తీసుకొస్తోంది. పూణేకు చెందిన లార్డ్ వెంకటేశ్వర చారిటబుల్ అండ్ రిలీజియస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు రూ. 5 కోట్లతో మండప జీర్ణోద్ధరణ పనులు చేపట్టింది. ఈ మేరకు డాక్యుమెంటేషన్ ప్రక్రియతో పనులను టిటిడి ప్రారంభించింది. చారిత్రక విశిష్టతకు భంగం కలగకుండా.. ఇక విజయనగర రాజుల కాలంలో నిర్మించిన పురాతన మండపం కాలక్రమంగా దెబ్బతింది. చారిత్రక విశిష్టతకు భంగం కలగకుండా ఆధ్యాత్మిక సాంకేతికతను సంప్రదాయ నిర్మాణ శైలిని మేడ నుంచి అలిపిరి పాదాల మండపం పనులు చేపట్టింది. 30 సీసీ కెమెరాలతో విజిలెన్స్ కనుసన్నల్లో పనులను చేపట్టింది. పునరుద్ధరణ పనుల్లో సాధ్యమైనంతవరకు పాత రాళ్లని వినియోగిస్తోంది. రాళ్లు పగిలి ఉంటే వాటిని అతికిస్తారేమో తప్ప కొత్తరాళ్లతో భర్తీ చేయకుండానే పనులు చేస్తారు. ఒకవేళ అసలు రాయి పూర్తిగా కనపడకుండా ధ్వంసమై ఉంటే తప్ప కొత్త రాళ్లను వాడకూడదన్న నిర్ణయంతో కట్టడం ప్రాచీనత చెక్కుచెదరనీయకుండా ఉంచుతుంది.



**పాత రాళ్లతోనే పునరుద్ధరణ 8 దశల్లో పనులు..** ఇక 8 దశల్లో అలిపిరి పాదాల మండపం పునరుద్ధరణతో పూర్వవైభవం తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతుంది. మండపంలోని పైకప్పులు, గోడలు నేల రాళ్లు ఇలా నిర్మాణ భాగానికి సంబంధించిన ప్రతి రాయికి నంబర్ వేసి డాక్యుమెంటేషన్ జరుగుతుంది. రాళ్ళను తొలగించడానికి ముందే ఆటోకాడ్ వంటి సాఫ్ట్‌వేర్ సహాయంతో ప్లాన్లు, ఎలివేషన్లు, డ్రాయింగ్స్ సిద్ధం చేస్తూ ప్రతి రాయి ఏ నెంబర్‌లో ఉందో నిక్షిప్తం చేస్తోంది. మరోవైపు మండపం లోపల బయట ప్రతి అంగుళాన్ని హెచ్‌డీ కెమెరాలు డ్రోన్లు ఫోటోగ్రామెట్రి పద్ధతులు వీడియో ఫోటో డాక్యుమెంటేషన్ చేస్తున్నారు. రాళ్లకు ఏమాత్రం దెబ్బ తగలకుండా స్కఫోల్డింగ్ ఏర్పాటు చేసి నిపుణుల పర్యవేక్షణలో ఒక్కోరాయిని జాగ్రత్తగా శాస్త్రీయత దించుతున్నారు. తొలగించిన రాళ్లను పక్కనే ఉన్న స్థలంలో క్రమ పద్ధతిలో పేర్చి భద్రపరుస్తున్నారు. ఏ రాయిని ఎక్కడ పెట్టారో లేఔట్ మ్యాప్ రూపొందిస్తున్నారు.

పాత రాళ్లతోనే పునరుద్ధరణ 8 దశల్లో పనులు.. ఇక 8 దశల్లో అలిపిరి పాదాల మండపం పునరుద్ధరణతో పూర్వవైభవం తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతుంది. మండపంలోని పైకప్పులు, గోడలు నేల రాళ్లు ఇలా నిర్మాణ భాగానికి సంబంధించిన ప్రతి రాయికి నంబర్ వేసి డాక్యుమెంటేషన్ జరుగుతుంది. రాళ్ళను తొలగించడానికి ముందే ఆటోకాడ్ వంటి సాఫ్ట్‌వేర్ సహాయంతో ప్లాన్లు, ఎలివేషన్లు, డ్రాయింగ్స్ సిద్ధం చేస్తూ ప్రతి రాయి ఏ నెంబర్‌లో ఉందో నిక్షిప్తం చేస్తోంది. మరోవైపు మండపం లోపల బయట ప్రతి అంగుళాన్ని హెచ్‌డీ కెమెరాలు డ్రోన్లు ఫోటోగ్రామెట్రి పద్ధతులు వీడియో ఫోటో డాక్యుమెంటేషన్ చేస్తున్నారు. రాళ్లకు ఏమాత్రం దెబ్బ తగలకుండా స్కఫోల్డింగ్ ఏర్పాటు చేసి నిపుణుల పర్యవేక్షణలో ఒక్కోరాయిని జాగ్రత్తగా శాస్త్రీయత దించుతున్నారు. తొలగించిన రాళ్లను పక్కనే ఉన్న స్థలంలో క్రమ పద్ధతిలో పేర్చి భద్రపరుస్తున్నారు. ఏ రాయిని ఎక్కడ పెట్టారో లేఔట్ మ్యాప్ రూపొందిస్తున్నారు. పురాతన పద్ధతులతోనే పూర్వ వైభవం.. పురాతన పద్ధతుల ఆధారంగానే కొత్త పునాదిని నిర్మించనున్నారు. ముందుగా సిద్ధం చేసుకున్న డాక్యుమెంటేషన్ ప్రకారమే ఏ రాయి ఎక్కడ ఉందో మళ్లీ అదే స్థానంలో అదే లెవెల్‌లో అమర్చుతారు. ఇక పైకప్పు నుంచి నీరు కారకుండా సాంప్రదాయ పద్ధతిలోనే వాటర్ టైటనింగ్ పనులతో పాదాల మండపానికి పూర్వ వైభవం తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతుంది.

# ఏపీలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు..

**పలు రైళ్లు ఆలస్యం**

ఈ మధ్య కాలంలో రైలు ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి. ఎక్కువగా రైలు పట్టాలు తప్పడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. తాజాగా ఏపీలోని ప్రకాశం జిల్లాలో ఓ



గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. నాలుఉప్పలపాడు మండలం అమ్మనబ్రోలు దగ్గర ఈ ఘటన చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని మరమ్మతులు చేపడుతున్నారు. ఈ రైలు పట్టాలు తప్పడంతో పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. గూడ్స్ రైలులోని వ్యాగన్లు పక్కనే ఉన్న రెండు రైల్వే ట్రాక్‌లపై పడిపోయాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న రైల్వే శాఖ అధికారులు, సాంకేతిక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. గూడ్స్ బోగీలు పట్టాలు తప్పడంతో.. విజయవాడ - చెన్నై ప్రధాన రైల్వే మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ప్రమాదం కారణంగా పలు ఎక్స్‌ప్రెస్‌రైళ్లు వివిధ స్టేషన్లలో నిలిచిపోయాయి.దాంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

# దుష్ప్రచార రాజకీయాలు మానాలని భగవంతుడిని వేడుకున్న వైసీపీ నేతలు

శ్రీకాళహస్తి, జనవరి 31,గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తి మండలం తొండమనాడు గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ పూజలు జరిగాయి. ఈ సందర్భంగా కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో కూటమి ప్రభుత్వ నేతలకు సద్బుద్ధి కలగాలని ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేశారు. అనంతరం అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ, శనివారం త్రయోదశి వంటి పవిత్ర దినంలో ఈ పూజలు నిర్వహించడం విశేషమని పేర్కొన్నారు. ఇటీవల తిరుమల లడ్డూ ప్రసాదంపై కల్తీ, యానిమల్ ఫ్యాట్ ఉందంటూ కూటమి ప్రభుత్వం గ్లోబల్ స్థాయిలో దుష్ప్రచారం చేసిందని ఆరోపించారు. ఆ ప్రచారం కారణంగా కోట్లాది మంది భక్తులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని తెలిపారు. ముఖ్యంగా శాకాహార భక్తులు దేవాలయ ప్రసాదం స్వీకరించడంపై పశ్చాత్తాపం వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అయితే ఈ వ్యవహారంపై సిట్ నిర్వహించిన దర్యాప్తులో లడ్డూ ప్రసాదంలో ఎలాంటి కల్తీ లేదని, యానిమల్ ఫ్యాట్ అసలు లేదని స్పష్టంగా తేల్చినట్టు గుర్తు చేశారు. ఈ నివేదిక భక్తుల మనోభావాలకు న్యాయం చేసిందని, ఇది భగవంతుడి నిర్ణయమేనని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు భగవంతుడికి కృతజ్ఞతలు తెలియజేసేందుకు ఈ పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం దుష్ప్రచార రాజకీయాలకు స్వస్తి చెప్పి, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఉయ్యాల సుధాకర్ రెడ్డి, కె.ఎస్. సుబ్రహ్మణ్యం, శివ యాదవ్, శ్రీవారి సురేష్, శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, డాక్టర్ శంకర్, పసల కృష్ణయ్య, జయచంద్రారెడ్డి, యుగంధర్ రెడ్డి, సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్, అంకయ్య, గణేష్, గంగిరెడ్డి, సురేష్, సుధాకర్ రెడ్డి, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు నాయుడు, నాగరాజు గౌడ్, మునిరెడ్డి, జై కృష్ణారెడ్డి, జీవికే రెడ్డి, సుధీర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ఆర్టీసీ సర్వీసు ప్రారంభించిన శాసనసభ్యులు ముత్తుముల..

**- స్వయంగా బస్సు నడిపిన శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి**

గాయత్రి వార్తలు:





పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైలానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం గిద్దలూరు ఆర్టీసీ డిపో నుండి నూతన బస్సు సర్వీసును స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి శనివారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ?ఆర్టీసీ డిపో ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు అశోక రెడ్డి పాల్గొని నూతన బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్ర పర్యటనకు వెళ్లే భక్తులకు రవాణా ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈ సర్వీసును అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఉపయోగపడే అనేక ఆర్టీసీ సర్వీసులను రద్దు చేశారని మండిపడ్డారు. ప్రయాణికుల కనీస అవసరాలను కూడా పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, గిద్దలూరు డిపోకు మరిన్ని నూతన బస్సులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం శాసనసభ్యులు అశోక రెడ్డి స్వయంగా స్టీరింగ్ పట్టి బస్సును నడిపారు. డ్రైవర్ సీటులో కూర్చుని బస్సు నడపడం చూసి అక్కడున్న ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు మరియు కార్యకర్తలు ఆశ్చర్యానికి లోనవడమే కాకుండా, ఆయన ఉత్సాహాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది ఏర్పాటు చేసిన సభలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిత్ర లేఖనం పోటీల్లో గెలుపొందిన ఆర్టీసీ సిబ్బందికి బహుమతులు అందచేశారు. అదే విధంగా జీరో ఫెయిల్యూర్స్ అవార్డుకు గిద్దలూరు డిపో ఎన్నిక కావటంతో డిపో సిబ్బందిని అభినందిస్తూ ఇన్ఛార్జ్ డిఎం కు ప్రశంశా పత్రం అందచేశారు..

# ప్రభుత్వ నిర్ణయానికి అక్షరసత్యం ఇంటింటి పెన్షన్ పంపిణీ చేసిన కూటమి

శ్రీకాళహస్తి, జనవరి 31,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్



కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ కార్యక్రమం "మేము సైతం" అంటూ శ్రీకాళహస్తి పట్టణం 31వ వార్డులో జనసేన, తెలుగుదేశం నాయకులు క్షేత్రస్థాయిలో చురుకుగా పాల్గొన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ నిర్ణయం మేరకు ఒకరోజు ముందుగానే లబ్దిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకులు జయప్రకాష్ సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ విజయవంతంగా నిర్వహించారు. నడవలేని అవ్వ తాతలు, వికలాంగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా గడప దాటే సహాయం అందించడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేశారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ, పెన్షన్ కేంద్రాలకు వెళ్లలేని వృద్ధులు, వికలాంగులకు "మేము సైతం" అంటూ సేవలందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల నిజమైన లబ్దిదారులకు నేరుగా మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జయప్రకాష్‌తో పాటు డిల్లీ బాబు, భార్గవ్, అలాగే తెలుగుదేశం నాయకులు ప్రతాప్, బాబు రెడ్డి, మురళి, మునిరాజ యాదవ్‌లతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల గడప వరకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు.

# పులి మళ్లీ వచ్చింది

**- అడవిలోకి వెళ్ళిందన్న పులి.. మళ్లీ పోలవరం మండలంలో ప్రత్యక్షం**
**- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలంటూ, అదేవిధంగా పులికి హాని చేయొద్దని పోలీసుల ప్రకటన**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్)

ఏలూరు జిల్లా పోలవరం మండల పరిధిలో రైట్ కాయిన్ కెనాల్ మీదుగా ఇటుకలకోట పంచాయతీలో మైదానప్రాంతంలో పెద్దపులి ప్రత్యక్షమైంది. శుక్రవారం రాత్రి ఇటుకలకోట పరిధిలో పశువులపై దాడులు జరిపినట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. పోలవరం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ముఖ్యంగా ఎన్నికల కోట వింజనం పట్టిసీమ పోలవరం ప్రాజెక్టు ఏరియా తదితర ప్రజలు తగు సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

- పులి సంచరిస్తున్న ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లరాదు.



- పశువులను ఆ ప్రాంతాలకు తోలుకొని వెళ్లరాదు
- పశువుల పాకల వద్ద రాత్రిపూట వెలుతురు ఏర్పాటు చేసుకోవాలి
- రాత్రిపూట ప్రజలు ఎవ్వరు బయట తిరగరాదు
- పులి కదలికల గురించి సమాచారం తెలిసిన ఎడల వెంటనే పోలీసులకు తెలియజేయాలి
- వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం పులికి హాని చేయుట శిక్షార్హం అత్యవసర పరిస్థితులలో పోలీస్ కంట్రోల్ రూమ్ డయల్ 112 సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు. పోలవరం ఎస్.ఐ.- 9440796664- సి.ఐ.944079663
- డి.ఎస్.పి.7382623680 - ఫారెస్ట్ రేంజ్ అధికారి 9440686660 నెంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు.

# ధార్మికసెల్ జిల్లా కో కన్వీనర్ ను కలిసిన చందన బ్రదర్స్ ప్రతినిధులు



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్)

ధార్మిక సెల్ ఏలూరు జిల్లా శాఖ కోకన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులను శనివారం జంగారెడ్డిగూడెంకు చెందిన చందన బ్రదర్స్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ముందుగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. 2026 కు సంబంధించిన నూతన పంచాంగం, లగ్న నిర్ణయం రాసే పుస్తకాలను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణాచార్యులు మాట్లాడుతూ చందన బ్రదర్స్ వారి వ్యాపారం, సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ ఆదేశాల అమలులో ఎం. సుబ్బయ్య చురుకైన పాత్ర

శ్రీకాళహస్తి,జనవరి 31, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఒక రోజు ముందుగానే ప్రారంభమైంది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వ నిర్ణయం మేరకు జనవరి 31వ తేదీనే పెన్షన్ పంపిణీ చేపట్టారు. ఈ క్రమంలో శ్రీకాళహస్తి పట్టణం 8వ వార్డులో ఉదయం 7 గంటల నుంచే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొని పెన్షన్ పంపిణీని పర్యవేక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఆదివారం ఇబ్బంది లేకుండా ముందుగానే పెన్షన్ అందించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకాళహస్తి గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు, జనవరి 31: రిపోర్టర్ : మునిరత్నం



శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల అప్ గ్రేడేడ్ పాఠశాల/కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశాల కోసం గిరిజన మరియు ఇతర వర్గాల బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తిలో 5వ తరగతి ప్రవేశాలకు మొత్తం 80 సీట్లు అందుబాటులో ఉన్నాయని, కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటగిరీల వారీగా సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీలను గిరిజన బాలికలకు మాత్రమే భర్తీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. అర్హత గల విద్యార్థినులు ఫిబ్రవరి 5, 2026 నుండి ఫిబ్రవరి 28, 2026 తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అదేవిదంగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థినులకు ఏప్రిల్ 4, 2026 తేదీన ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు తెలుగు గంగ కాలనీ, శ్రీకాళహస్తిలోని గురుకుల బాలికల అప్ గ్రేడేడ్ పాఠశాల/కళాశాల ప్రాంగణంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఈ క్రింది నంబర్ ని సంప్రదించగలరని కోరడం జరిగినది.

సెల్ - 9703220780

# శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించిన వైయస్ షర్మిల సలహాదారు పాల్వాయి రాఘవేంద్ర రెడ్డి



శ్రీకాళహస్తి, జనవరి 31,గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్

ముక్కంటి శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం వైయస్ షర్మిల రెడ్డి గారి రాజకీయ సలహాదారు పాల్వాయి రాఘవేంద్ర రెడ్డి శ్రీకాళహస్తికి విచ్చేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం ఆయన శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్వాయి రాఘవేంద్ర రెడ్డిని కలుసుకుని స్వామి దర్శన విశేషాలను తెలుసుకున్నారు. దేవాలయ దర్శనం అనంతరం రాజకీయ అంశాలపై కూడా వారు చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆంటోనీ, అలాగే నాగరాజు, మహేష్, చిరంజీవి, మాస్, చరణ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చరిత్ర సృష్టించనున్న నిర్మలా సీతారామన్

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్)



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సరికొత్త చరిత్ర సృష్టించనున్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీన ఆమె వరుసగా 9 వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఒకే ప్రధానమంత్రి (నరేంద్ర మోదీ) హయాంలో అత్యధిక సార్లు ఈ ఘనత సాధించిన ఒకే ఒక మంత్రిగా రికార్డు నెలకొల్పనున్నారు. ఇప్పటివరకు మొరార్జీ దేశాయ్ 10సార్లు, చిదంబరం 9సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ అవి వేర్వేరు ప్రధానుల కాలంలో జరిగాయి. వరుసగా అత్యధిక బడ్జెట్లు (9) ప్రవేశపెట్టిన ఏకైక మంత్రిగా నిర్మలమ్మ నిలవనున్నారు.

# వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా దామిశెట్టి సుదీర్ నాయుడు

**కావలి: గాయత్రి వార్తలు కిషోర్ రిపోర్టర్ దాసరి**



కావలి కి చెందిన దామిశెట్టి సుదీర్ నాయుడు కు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శ గానియమిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుండి ఉత్పరువులు విలువడ్డాయి గతంలో దామిశెట్టి సుదీర్ నాయుడు వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మేధావుల ఫోరం జెనరల్ సెక్రెటరీ గా నియమితులయ్యారు.నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా. నెల్లూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ గా మరియు జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్ గా పనిచేశారు. దశాబ్దాలు గా రాజకీయాలలో ఉన్న కుటుంబం గా కావలి నియోజకవర్గ పరిధిలో వారికి మంచి గుర్తింపు ఉంది. గతంలో వారి తల్లి శాంతమ్మ కావలి రూరల్ మండలం లు వీ్ూా గా మరియు ్ా.ం.జ గా పనిచేశారు. అదేవిధంగా వారి తండ్రి కావలి మున్సిపల్ కౌన్సిలర్ గా పనిచేశారు. వారి బాబాయ్ కావలి రూరల్ మండలం కు వీ్ూా గా అదేవిధంగా మరో బాబాయ్ జిల్లా ఙ.జ.వీ.ూ డైరెక్టర్ గా పనిచేయటం జరిగింది. ఈ నేపథ్యంలో సుధీర్ నాయుడు కు కీలక భాద్యతలు అప్పగించటం పార్టీ కి ఉపయోగపడుతుందని పార్టీ అభిమానలు , నాయకులు అభిప్రాయపడుతున్నారు.

# అధ్యాపకుల కృషి-విద్యార్థుల పట్టుదల ఫలితం... ఎంబీఏలో ఘన విజయం

**శ్రీకాళహస్తి, జనవరి 31,గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**



శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి గ్రామ సమీపంలో ఉన్న శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ కళాశాలలో ఎంబీఏ రెండవ సెమిస్టర్ (2024--26 బ్యాచ్) ఫలితాల్లో విద్యార్థులు ఘన విజయం సాధించారు. మొత్తం మీద 92 శాతం ఉత్తీర్ణత నమోదు కావడంతో కళాశాలలో విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు.జూలై నెలలో నిర్వహించిన రెండవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు జనవరి 31, 2026న విడుదల కాగా, కళాశాల విద్యార్థులు విశ్వవిద్యాలయ స్థాయిలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్, హెచ్ఓడీలు, అధ్యాపక బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.ఫలితాల్లో మెరుం మమత ప్రథమ స్థానం, బొడుగు రజినీ ద్వితీయ స్థానం, జలదంకి లిఖిత తృతీయ స్థానం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ ఘన విజయానికి కారణమైన అధ్యాపక బృందం మరియు విద్యార్థులను మిద్దెల హరి ప్రత్యేకంగా అభినందించారు.

# సభ్యత, సంస్కారం మరిచిన వ్యాఖ్యలు తగవు - డా. ఎం. ఉమేష్ రావు

## - అంబటి రాంబాబు వ్యాఖ్యలపై టీడీపీ బీసీ విభాగం మండిపాటు

**శ్రీకాళహస్తి, జనవరి 31,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్**



వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు తీవ్ర స్థాయిలో ఖండించారు. రాజకీయ విమర్శల పేరుతో సంస్కారం, సభ్యతను మరిచి మాట్లాడటం అంబటి రాంబాబుకు అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. ప్రపంచమే ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారని, ప్రధాని నరేంద్ర మోదీ సహా అంతర్జాతీయ స్థాయి నేతలకు కూడా చంద్రబాబు ఆదర్శంగా నిలుస్తున్నారని డా. ఉమేష్ రావు పేర్కొన్నారు. అటువంటి నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని హితవు పలికారు. అంబటి రాంబాబును రాజకీయంగా సమాజం నుంచి బహిష్కరించాలని పౌర సమాజానికి పిలుపునిచ్చారు.రాష్ట్రంలో మళ్లీ బూతుల రాజకీయాన్ని వైసీపీ నేతలు తెరపైకి తీసుకువచ్చి రాజకీయాలను కలుషితం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో అసెంబ్లీ వేదికగా చంద్రబాబు కుటుంబంపై చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని గుర్తు చేశారు. మాజీ మంత్రి హోదాలో ఉండి కూడా ఈ తరహా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు.రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం అనాగరికతకు నిదర్శనమని, ముఖ్యమంత్రి కుటుంబాన్ని ఉద్దేశించి మాట్లాడిన తీరు సభ్య సమాజాన్ని అవమానించేలా ఉందని డా. ఉమేష్ రావు వ్యాఖ్యానించారు. ప్రజలంతా ఈ విషయాన్ని గమనిస్తున్నారని, తగిన సమయంలో అంబటి రాంబాబుకు ప్రజలే సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తంగేళ్లపాలెం పీఏసీఎస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి తదితరులు పాల్గొనారు

# ఐటిడిఏ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

- గిరిజన అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు
- ఐటీడీఏ నిధులు కలెక్టర్ అనుమతి లేకుండా ఖర్చు చేస్తే కఠిన చర్యలు
- ఐటీడీఏ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ
- గిరిజన ప్రాంతాల్లో మార్చి 31వ తేదీ నాటికి మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేయాలి
- గిరిజనుల వైద్య సేవలో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ పై చర్యలు
- ఐటీడీఏ కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి

**గాయత్రి వార్తలు, ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్)**

గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి ,సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. కలెక్టరేట్ లోని గౌతమి సమావేశపు హాలులో శనివారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనులు,వారి సామాజిక ఆర్థిక అభివృద్ధికి,గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి జన్ మన్ యోజన ధర్తి ఆభా జన భాగి దారి అభియాన్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు గృహాలు, తాగునీరు రోడ్లు, విద్యుత్,విద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేసిందని, ఆ పనులన్నీ మార్చి నెలాఖరు నాటికి పూర్తిచేసి విధంగా నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి స్వయం సహాయక సంఘ సభ్యులకు అదనపు రుణాలు అందించాలని గృహాలు నిర్దేశించిన సమయంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా పథకం ద్వారా 86 పనులు మంజూరు కాగా 78 పనులు మాత్రమే పూర్తి అయ్యాయని మిగిలిన పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లోని 86 గ్రామాలకు గాను 81 గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం అందించారని, మిగిలిన 5 గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మొబైల్ టవర్ ఏర్పాటు పనులను కూడా ఫిబ్రవరిలోగా పూర్తి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లోని పాఠశాలలు, వసతి గృహాలకు కావలసిన త్రాగునీరు, టాయిలెట్లు వంటి సౌకర్యాలపై రెండు రోజుల్లోగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.గిరిజన పాఠశాలలు,వసతి గృహాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన యువతకు నైపుణ్య అభివృద్ధిలో శిక్షణ అందించి జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా నిధులు వినియోగిస్తే కఠిన చర్యలు:**

ఐటీడీఏలో అకౌంట్స్ అధికారి బదిలీ అయినప్పటికీ ఆ స్థానంలో వేరొకరిని నియమించకపోవడం, నిధులు వినియోగంపై ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాములు నాయక్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటీడీఏ నిధులను జిల్లా కలెక్టర్ అనుమతితో మాత్రమే ఖర్చు చేయాలని తెలిపారు. ఐటిడిఏ నిధుల వినియోగంపై సమగ్ర విచారణ చేయిస్తానని కలెక్టర్ అనుమతి లేకుండా నిధులు వినియోగించారని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.అన్ని అధికారులతో జరిపిన సమీక్షలోఅభివృద్ధి కార్యక్రమాలు నమోదు చేయవలసిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పనుల పర్యవేక్షణ విఫలం కావడం,సమీక్షలో సరైన సమాచారం అందించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పనితీరు మెరుగుపరుచుకోవాలని పీఓను హెచ్చరించారు. గిరిజనులకు అందించే వైద్య సేవలపై కలెక్టర్ అసంతృప్తి:

గిరిజన ప్రాంతాలలో గత 9నెలల్లో 281 మంది మహిళలకు అబార్షన్ కావడం, 319 మంది పుట్టిన పిల్లలు నమోదు కాకపోవడం ఎన్సీడీ సర్వే, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల వివరాలు, రక్తహీనతతో బాధపడుతున్న ప్రజల



వివరాలు,ఇమ్యునైజేషన్ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రులలో గిరిజనులకు అందుతున్న వైద్యసేవలపై సరైన సమాచారం అందించని ఐటిడిఏ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. సురేష్ కుమార్ పనితీరుపై సమగ్ర విచారణ చేసి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డి.ఎం.హెచ్.ఓ.డా.అమృతంను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా 281 మంది మహిళలకు అబార్షన్ కావడంపై కూడా కేసులవారీగా వివరాలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో బాల్య వివాహాల కారణంగా అబార్షన్ అవుతున్నాయని పి.ఓ. తెలియజేయడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాల్యవివాహాల అరికట్టాల్సిన అధికారులు, జరుగుతున్నాయని తెలియజేయడం బాధ్యతారాహిత్యమన్నారు. సమావేశంలో ట్రాన్స్ కో, ఆర్ డబ్ల్యూఎస్, ఐసిడియస్, డిఈఓ, డి ఆర్ డి ఓ, పంచాయతీరాజ్, ఐటీడీఏశాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో రహదారి ప్రమాదాల నివారణ

## - జిల్లా అడిషనల్ ఎస్పీ, ఎన్.సూర్యచంద్రరావు

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్)**

రహదారి నియమాలను పాటించడంతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతోనే రహదారి ప్రమాదాల నివారణ సాధ్యమని, ప్రతి పౌరుడు బాల్యం నుంచే రహదారి భద్రతా నియమాలపై తప్పక అవగాహన కలిగి ఉండాలని జిల్లా అడిషనల్ ఎస్పీ నక్కా సూర్య చంద్రరావు అన్నారు. శనివారం వట్లూరు సి.ఆర్.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రవాణా శాఖ నిర్వహించిన 37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమానికి సూర్య చంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 లో లార్డ్ మెకాలే రహదారి ప్రమాదాల్లో స్వల్ప గాయాలకు కారణమైన వారిపై సెక్షన్ 338, పెద్ద గాయాలకు కారణమైన వారిపై సెక్షన్ 304, 1980 లో మరణానికి కారణమైనవారిపై 304(ూ) అమలు చేసేవారని, తదనంతర కాలములో ఎం.వి. యాక్ట్ ను తీసుకు రావడం జరిగిందన్నారు. వాహనాన్ని తీసుకుని బయటకు వెళ్లిన కుటుంబ సభ్యులు తిరిగి వచ్చేవరకు ఇంటిలోని వారు



భయపడుతూనే ఉంటారని, ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబాలు కోలుకోలేని దుస్థితికి వెళ్లిపోతాయని, ప్రతిఒక్కరు రహదారి నియమాలు పాటిస్తూ సురక్షంగా గమ్యానికి చేరుకోవాలి అన్నారు. రహదారి నియమాలను పాటించడంతో పాటుగా, అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతోనే రహదారి ప్రమాదాలను నివారించగలమన్నారు. 18ఏళ్లు దాటిన వెంటనే డ్రైవింగ్ లైసెన్స్ పొందాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వాహనానికి ఇన్సూరెన్స్ లేకపోయినా, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా ఎటువంటి భీమా మొత్తం అందదని, అన్ని పత్రాలు మనుగడలో ఉన్నప్పుడు మాత్రమే సుమారు కోటి రూపాయల వరకు భీమా మొత్తం అందుతుందని సూర్య చంద్రరావు అన్నారు. ఆర్టీవో ఎస్.బాలేందు శేఖర్ మాట్లాడుతూ.. ఈ నెల రోజులూ రవాణా శాఖ అనేక కార్యక్రమాలు నిర్వహిచడం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతా నియలమాలపై అవగాన కల్పించామని, వాటిని పాటించి ప్రమాదాల సంఖ్యను తగ్గించడంలో ప్రతిఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. వకథాన్, మెడికల్ క్యాంపు, హెల్మెట్ ర్యాలీ, విద్యార్థులతో మాబ్ డ్యాన్స్, జిల్లా వ్యాప్తముగా వాహన డీలర్లకు, ఆటో, మ్యాక్సీ క్యాబ్, ఆర్టీసీ, విద్యాసంస్థల బస్సు డ్రైవర్లకు, 54 వివిధ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రహదారి భద్రతనియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటుగా క్విజ్, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించామన్నారు. గత యాడాది జిల్లాలో 760 రహదారి ప్రమాదాలు జరగగా, 300 మంది చనిపోయారని, 430 మందిగా పైగా గాయాలపాలయ్యారన్నారు. ఇందులో అధికంగా ద్విచక్ర వాహనదారులే ఉన్నారన్నారు. శరీరములో ఎక్కడ గాయమైన కోలుకోడానికి అవకాశం ఉందని, తలకు గాయమైతే ప్రాణం పోతుందని అందువలన హెల్మెట్ ను తప్పక ధరించాలన్నారు. ప్రతి డ్రైవరుకు డ్రైవింగ్ లో తప్పక ఉండాల్సిది ఓపిక, సహనం అన్నారు. విద్యార్థులను, ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు క్షేమముగా చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందన్నారు. అందువలన ప్రతి డ్రైవర్ రహదారి నియమాలు విధిగా పాటించినప్పుడు మాత్రమే ప్రమాదాలను నివారించగలమన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని శేఖర్ హితవు పలికారు. ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి మానుకోవాలన్నారు. వాహన తనిఖీ అధికారులు సిగ్నల్స్, ప్రాణాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలను, గుడ్ సమారిటన్ తదితర విషయాలను వివరించారు. తదనంతరం రహదారి భద్రతా మాసోత్సవాల్లో పాల్గొన్న విదార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. 3 టౌన్ సి.ఐ. కోటేశ్వరరావు, ఎస్.ఐ. రాంబాబు, వాహన తనిఖీ అధికారులు రమేష్ బాబు, వాహన తనిఖీ అధికారులు జి.ప్రసాదరావు, ఎన్.డి. విఠల్, జమీర్, సురేష్, జగదీశ్, స్వామి, నెహ్రు, కళ్యాణి, ప్రజ్ఞ, కళాశాల ప్రిన్సిపాల్, ఆర్టీసీ డిపిటిఓ ఎస్.కె. షాబాన్, ఏం.డి. బి.వాణి, కలశాల బస్సు డ్రైవర్లు, విద్యార్థులు ఎన్.సి.సి. విద్యార్థులు, ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# స్వీపర్ పై స్కూల్ టీచర్ లైంగిక వేధింపులు-సిఐటియు ధర్నా

**గాయత్రి వార్తలు, ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్)**




ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలోని ఇబ్రహీంపేట పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ కె.వెంకటేశ్వరమ్మ ను అదే పాఠశాల ఉపాధ్యాయుడు దుత్త రాంప్రసాద్ రోజు అసభ్యంగా తిడుతూ లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. సిఐటియు మండల కన్వీనర్ ఎర్నం సాయికిరణ్ ఆధ్వర్యంలో కుకునూరు లోని మండల విద్యావనరుల కేంద్రం ముందు బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ రోజు స్కూలుకు ఆలస్యంగా రావడమే కాకుండా,జనవరి 26 రిపబ్లిక్ డే రోజు కూడా ఉదయం రాకుండా11 గంటలకు వచ్చి జండా వందనాన్ని అవమానించారని తెలిపారు. బాలురను కొట్టడాన్ని బాలికలను అసభ్యంగా తాకడాన్ని బూతులు మాట్లాడడాన్ని ఖండించిన తనను వేధించడం మొదలు పెట్టాడని ఆమె తెలిపారు. ఒంటరిగా ఉన్న తనను లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని బాధితురాలు తెలిపారు. అతనిపై ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఆన్లైన్ ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు కన్వీనర్ సాయికిరణ్ మాట్లాడుతూ గతంలో టీచర్ రాంప్రసాద్ ఫోక్సో కేసు కింద అరెస్టై సస్పెండ్ అయ్యారని తెలిపారు.అతనిపై కఠిన చర్యలు తీసుకొని స్వీపర్ కు న్యాయం చేయాలని సాయికిరణ్ డిమాండ్ చేశారు

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.